# 27

# యూదా నాయకులకు హెచ్చరిక

## (యెషయా 28)

క్రీ.పూ. 722 సంవత్సర కాలంలో అనగా ఉత్తర ఇశ్రాయేలు రాజ్యాలు పతనావస్తకు చేరుకున్న సంవత్సరాల్లో, యూదా మాత్రం ఐగుప్తుతో సత్సంబంధాలు సంధిచేసుకోవడంలో ఆతురతలోయున్నది. ఐగుప్తుతో సంధిచేసుకోవడంలోని పొరపాటును 28 నుండి 33 వరకు యెషయా కళ్ళకు కట్టినట్టుగా వివరిస్తున్నాడు. అంటే ఒక శతాబ్దం తర్వాత యిర్మీయా గనుక చేసినట్లుంటుంది. ఇక్కడ నాయకులు దేవున్ని నమ్మడంలో విఫలులయ్యారు. అదే సమస్యకొనసాగుచున్నది. ఇది హిజ్కియా పరిపాలనాకాలం (క్రీ.పూ. 715-695) అని పండితులనేకులు అభిప్రాయపడుచున్నారు.

### ఎఫ్రాయిమును: దేవుడు తప్పక శిక్షిస్తాడు (28:1-6)

1వ వచనం నుండి 4వ వచనం వరకు ఉత్తర రాజ్యాలకు శిక్షను గూర్చిన వివరణ సూచించబడింది. ఇక తర్వాత భాగం "శ్రమల పుస్తకంగా" పరిచయం చేయబడినది.

త్రాగుబోతులగు ఎఫ్రాయిమీయుల అతిశయ కిరీటమునకు శ్రమ
వాడిపోవుచున్న పుష్పమువంటివారు సుందర భూషణ మునకు శ్రమ
ద్రాక్షారసమువలన కూలిపోయినవారి ఫలవంతమైన లోయ తలమీదనున్న
  కిరీటమునకు శ్రమ.
ఆలకించుడి, బలపరాక్రమములు గలవాడొకడు ప్రభువుకు ఉన్నాడు
ప్రచండమైన వడగండ్లును ప్రచండమైన జలముల ప్రవాహమును
ప్రచండమైన వరదయు కొట్టివేయునట్లు
ఆయన తన బలముచేత పడద్రోయువాడు.
త్రాగుబోతులగు ఎఫ్రాయిమీయుల అతిశయ కిరీటము కాళ్లతో త్రొక్కబడును.
ఫలవంతమైన లోయ తలమీదనున్న వాడిపోవు పుష్పమువంటిదాని సుందరభూషణము
వసంతకాలము రాకమునుపు పండిన మొదటి అంజూరపు పండువలె అగును.
దాని కనుగొనువాడు దాని చూడగానే అది వాని చేతిలో పడినవెంటనే
అది మ్రింగివేయబడును.

### గద్దింపు (1-4 వచనాలు)

"శ్రమ" (*hoy*) ఇశ్రాయేలుపై పడబోవుచున్న శోకకరమైన విపత్తును గూర్చి సంక్షిప్తపర్చబడినది (1 వచనం). "ఎఫ్రాయిము" (ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలు) మీద పడబోతున్న విపత్తును గూర్చిన దైవోక్తిని యెషయా గుర్తుచేశాడు. అది వారు క్రీ.పూ. 722లో పతనమవకమునుపు ఇక్కడ త్రాగుబోతు అనేపదం (7:8; 17:3 చూడు), తొట్రుపడుతూ తూలుతూ ఉన్న ఇశ్రాయేలు నాయకులను గురించి ఎంతో భావగర్భితంగా వివరించబడెనని గ్రహించాలి. ఇశ్రాయేలు తన ఉనికిని కోల్పోతున్న ఆఖరి సంవత్సరాల్లో ఉన్న పరిస్థితులివి.

బలపరాక్రమముగల ప్రతినిధి యొకనిని ప్రభువు ఏర్పరచుకున్నాడు (2ఎ వచనం), ఆయన ప్రజలమీదకు గొప్ప ప్రచండ తుఫానుగా వారిని నాశనం చేయడానికి అష్షూరు వచ్చుచున్నది (2బి, 3 వచనాలు). వీరి దృష్టిలో ఎఫ్రాయిము "మొదటి అంజూరపు పండువలె" (4 వచనం), అది దాని రుచివాసనకు ప్రసిద్ధమైనది, దాన్ని ఎవరైనా చూడగానే మ్రింగవలెనన్నంతగా అనిపిస్తుంది.

**నిరీక్షణా సందేశము: యెహోవా రక్షించును (5, 6 వచనాలు)**

ఆ దినమున సైన్యములకధిపతియగు యెహోవా శేషించిన తన ప్రజలకు తానే భూషణ
 కిరీటముగా నుండును
సౌందర్యముగల మకుటముగా నుండును.
ఆయన న్యాయపీఠముమీద కూర్చుండువారికి తీర్పు తీర్చ నేర్పు ఆత్మగాను
గుమ్మమునొద్ద యుద్ధమును పారగొట్టువారికి
పరాక్రమము పుట్టించువాడుగాను ఉండును.

శ్రమల్లో నిరీక్షణా సందేశం యిమిడియున్నది. అబద్ధం అనబడిన "సుందరం" మరియు "భూషణము" అనునది ప్రభువు యొక్క రక్షణదినమున సౌందర్యముగల మకుటముగా నుండును. అది "శేషించిన తన ప్రజలకు తానే భూషణ కిరీటముగా నుండును" (5 వచనం). **ప్రభువు** న్యాయవాదులకు సరైన "ఆత్మను" అనుగ్రహిస్తాడు లేదా "స్వభావాన్ని" అనుగ్రహిస్తాడు. అంతేగాక ఆయన యుద్ధంలో వారి "శక్తిగా" నిలుస్తాడు (6 వచనం).

## మత నాయకులకోసం: దేవుడు తీర్పు తీర్చును (28:7-13)

**నాయకులు "త్రాగుబోతులుగా" ఉన్నారు (7, 8 వచనాలు)**

మొట్టమొదటి "శ్రమ" అనునది 7, 8 వచనాలతో ప్రారంభమగుచున్నది. ముఖ్యంగా సోలిపడిపోయిన ఎఫ్రాయిము నాయకులవలె ఉన్న యూదా నాయకులను యెషయా ప్రత్యేకించి నిందిస్తున్నాడు.

అయితే వీరును ద్రాక్షారసమువలన సొక్కి సోలుదురు మద్యమువలన తత్తరపడుదురు
యాజకులేమి ప్రవక్తలేమి అందరును మద్యమువలన సొక్కి సోలుదురు
ద్రాక్షారసము వారిని మ్రింగివేయుచున్నది
మద్యమువలన తత్తరపడుచున్నారు
దర్శనము కలుగునప్పుడు సోలుదురు
తీర్పు తీర్చు కాలమున తత్తరపడుదురు
వారి భోజనపు బల్లలన్నియు వాంతితోను కల్మషములతోను నిండియున్నవి
అవి లేనిచోటు లేదు.

"యాజకుడు మరియు ప్రవక్త" (7 వచనం). త్రాగుబోతులతో పోల్చబడినారు. వారు నిజంగా త్రాగినారో లేదో గాని వారివాలకం చూస్తే అచ్చంగా త్రాగుబోతు, వాళ్ళు తూలితొట్రుపాటు పడుతున్నట్లేవుంది. అసలు వీరెవరో మనకు తెలుసా, వీరికి ప్రభువు అనుగ్రహించిన బరువు బాధ్యతలు ఏమంటే, వారి దేశాన్ని దైవిక విధానంలో

నడిపించి, సూచననిచ్చి నడపించవలెనని దేవుడు కోరిన వారే సుమా! (ద్వితీయోపదేశకాండము 18:18; లేవీయకాండము 10:11 చూడు.) "ఇక్కడ వాడబడిన పదజాలం ఈ ఇరువర్గాలవారు యెహోవా నిశ్చయించిన ఒకేరకమైన గుణలక్షణాలు గలవారుగా యున్నారు."[1]

"వారి భోజనపు బల్లలన్నియు వాంతితోను కల్మషములతోను నిండియున్నవి అవి లేనిచోటు లేదు" (8 వచనం). యిక్కడ వర్ణించబడిన వివరణ వారిలో ఆత్మీయ అవగాహన లేకపోవడంవల్ల పెచ్చుమీరిన వేశ్యాసాంగత్యం.

### ప్రవక్తలను నాయకులు తృణీకరించుచున్నారు (9–13 వచనాలు)

"కృపా వాక్యమును తిరస్కరించగా శాప వచనమాయెను"[2] అని J. Alec Motyer అన్నాడు. యూదా ప్రజల స్థితి అలా ఉంది.

> వాడు ఎవరికి విద్య నేర్పును? ఎవరికి వర్తమానము తెలియజేయును?
> తల్లిపాలు విడిచినవారికా? చన్ను విడిచినవారికా?
> ఆజ్ఞవెంబడి ఆజ్ఞ ఆజ్ఞవెంబడి ఆజ్ఞ
> సూత్రము వెంబడి సూత్రము సూత్రమువెంబడి సూత్రము
> కొంత ఇచ్చట కొంత అచ్చట
> చెప్పుచున్నాడని వారనుకొందురు.
> నిజమే, అలసినవానికి నెమ్మది కలుగజేయుడి
> ఇదే నెమ్మది ఇదే విశ్రాంతి అని చెప్పినవాడు
> నత్తివారి పెదవుల చేతను అన్యభాషతోను
> ఈ జనులతో మాటలాడుచున్నాడు.
> అయినను వారు విననొల్లరైరి.
> కావున వారు వెళ్లి వెనుకకు మొగ్గి విరుగబడి చిక్కుబడి పట్టబడునట్లు
> ఆజ్ఞవెంబడి ఆజ్ఞ ఆజ్ఞవెంబడి ఆజ్ఞ
> సూత్రము వెంబడి సూత్రము సూత్రమువెంబడి సూత్రము
> కొంత ఇచ్చట కొంత అచ్చట యెహోవా వాక్యము మీకు వచ్చును.

తన దేశం యొక్క పరిస్థితిని గమనిస్తు ప్రవక్త యిలా అడుగుచున్నాడు, "వాడు ఎవరికి విద్య నేర్పును? ఎవరికి వర్తమానము తెలియజేయును? తల్లిపాలు విడిచినవారికా? చన్ను విడిచినవారికా?" (9 వచనం). నాయకులు, ప్రజలు జ్ఞానాన్ని తృణీకరించినారు. ఇదే చెరకు కారణమైంది (5:13). బాగా పరిణతి చెందిన పెద్దలు వారికి అందించబడుచున్న సూచనలు పెడచెవిని బెట్టేవారు, ఆలాంటప్పుడు తన మాటలు వింటారని చిన్న పిల్లల వైపు ఎంతో నిరీక్షణతో తిరుగవలెనా? యూదాలోని స్త్రీ పురుషుల్లోయున్న అజ్ఞానమును, అసంపూర్ణతను వ్రేలుపెట్టి చూపేదిగా ఉంది యెషయా యొక్క ప్రశ్న.

10 వచనం నుండి 13 వచనం వరకున్న వాక్య భాగంలో యాజకులు ప్రవక్తలు వారివారి విద్యుత్ ధర్మాన్ని అనగా బోధించడం నిర్వహించుటకు అనర్హులన్నట్లుగా వారిపై నిందారోపణ గురించి యున్నది. యెషయా మాటలను జ్ఞానంలేని పదాలుగా పరిగణించారు. ఈ రోజుల్లో కూడ బోధకులనేకులు దేవుని సందేశాన్ని ఏదో ముక్కలు ముక్కలుగా స్వీకరిస్తు తక్కినవాటిని విడిచి పెట్టుతున్నారు. ప్రతివారు పౌలు యొక్క మాదిరిని తప్పక అనుసరించాలి. అతడు, "దేవుని సంకల్పమంతయు మీకు తెలుపకుండ నేనేమియు

దాచుకొనలేదు" (అపొస్తలుల కార్యములు 20:27) అని అన్నాడు. బహుశ యెషయా అష్షూరువారి గురించి ప్రస్తావించుచుండవచ్చు ఎందుకంటే వారి "పరాయి భాష ఉచ్చరణను బట్టి" (యాస) పొలుకూడ నంగినంగిగా మాట్లాడడం సంభాషణ గురించి 11వ వచనంలో ప్రస్తవిస్తున్నాడు. ఒకవేళ అది వినడానికి సొంపుగావుండేవుండవచ్చుకాని పరిణత చెందిన వారికిది విలువలేనిదిగా కనిపిస్తుంది (1 కొరింథీయులకు 14:21).

యూదా కూడ వినడానికి తిరస్కరించింది అనేది విషాదాంత ముగింపు (13బి వచనం) దేవుని యొక్క మాటలను పెడచెవిని బెట్టడం అనే పాపం ఇశ్రాయేలీయులకు మొదటినుండి పరిపాటే (ద్వితీయోపదేశకాండము 8:20; యెహోషువ 5:6). 2 దినవృత్తాంతముల గ్రంథకర్త ఈ విధంగా వ్రాస్తున్నాడు, "తన వైపునకు వారిని మళ్లించుటకై యెహోవా వారియొద్దకు ప్రవక్తలను పంపగా ఆ ప్రవక్తలు వారిమీద సాక్ష్యము పలికిరి గాని వారు చెవియొగ్గక యుండిరి" (2 దినవృత్తాంతములు 24:19).

## రాజకీయ నాయకులు: అపహాసకులను దేవుడు గద్దిస్తున్నాడు (28:14–22)

ఈ వాక్య భాగం మొదటి నుండి చివరి వరకు అపహాసకులు ప్రభువు యొక్క వాక్కునకు చెవి యొగ్గవలెనని పిలుపునిస్తూ వ్రాయబడింది. అబద్ధ ప్రవక్తల తప్పుడు బోధలవల్ల వచ్చే తప్పుడు నిరీక్షణకు నిజమైన స్వచ్ఛమైన ప్రభువు వాక్యము ద్వారా వచ్చే నిజమైన క్షేమానికి మధ్యగల వ్యత్యాసం ఎత్తి చూపించబడింది.

### దేవుని వాక్యమును వినుడి (28:14, 15)

> కాబట్టి యెరూషలేములోనున్న యీ జనులను ఏలు అపహాసకులారా, యెహోవా వాక్యము
> వినుడి
> –మేము మరణముతో నిబంధన చేసికొంటిమి
> పాతాళముతో ఏకమైతిమి
> ఉపద్రవము ప్రవాహమువలె వడిగా దాటునప్పుడు అది మాయొద్దకు రాదు
> అబద్ధములను మాకు ఆశ్రయముగా చేసికొంటిమి
> మాయక్రింద దాగియున్నాము
> అని మీరు చెప్పుకొనుచున్నారే.

"యెహోవా వాక్యము వినుడి" (14 వచనం). అంటూ యూదా ప్రజలకు విన్నపం చేసుకున్నాడు. అప్పటి ఉత్తర రాజ్యాల పతనానికి కారకులైన రాజకీయ నాయకులు మతనాయకులను పోల్చి చెబుతూ ముగించుచున్నాడు.

ఆ నాయకులను అతడు "అపహాసకులు" అంటూ సంబోధిస్తున్నాడు. యెరూషలేములో జీవిస్తున్న ప్రజలను పరిపాలిస్తుంది వాళ్ళే. "అపహాసకులు" (*latson*) అనేది దుష్టులను ఉద్దేశించివాడబడే ఎంతో కఠినమైన పాత నిబంధన పదం. అపహాసకుడు అనబడినవాడు అవివేక అసహ్యుడు, ఎదిరించు స్వభావం, మంచి అనేదానికి తన వెన్ను త్రిప్పి వ్యతిరేకించువాడు. ఎలాంటి సూచనలు, క్రమశిక్షణను వ్యతిరేకించేవాడు. సామెతలు గ్రంథంలో అపహాసకులను ఖండించడం నిందించడం గురించి తరచుగా మనం గమనించగలం.[3] Derek Kidner గారిలా అంటున్నారు, "ఇక్కడ వీడు చేసిన చెడ్డ కార్యం ఏమంటే, ఒక

సాధారణమైన దుష్టుడు చేసేలాంటి తప్పుకాదు గాని, నష్టపెట్టివేదిస్తూవుండే పాపి చేసే భయంకరమైన నష్టంలాంటిది."[4] ఆహా ఈ నాయకుల మీద నింద ఎంత భయంకరంగా ఉంది సుమా! వారు తప్పుత్రోవ ఏర్పరచుకోవడమేకాదు గాని, సత్యమైన మార్గాన్ని కూడ అపహాస్యంచేసి తృణీకరించారు. వారు దారి మళ్ళడమే కాదు యితరులను కూడ దారి మళ్ళించారు, మళ్ళిస్తున్నారు.[5]

15వ వచనం యూదా రాజులు యితర దేశాలతో ఎలాంటి సంబంధాలు కలిగియున్నారో దాన్ని గురించి వివరించబడియున్నది. వారి వారి నమ్మకాలు అన్ని మూఢనమ్మకాలు "మోసంతో" కూడుకున్నవి. ఐగుప్తు వారు చేసుకున్న ఒడంబడికలు వారిని తప్పించలేక పోయాయి.

**ఎంతో విలువైన మూల రాయి సీయోనులో వేయబడినది (28:16-22)**

ప్రభువగు యెహోవా ఈలాగున సెలవిచ్చుచున్నాడు
-సీయోనులో పునాదిగా రాతిని వేసినవాడను నేనే
అది పరిశోధింపబడిన రాయి అమూల్యమైన తలరాయి
బహు స్థిరమైన పునాదియైన మూలరాయియైయున్నది
విశ్వసించువాడు కలవరపడడు.
నేను న్యాయము కొలనూలుగాను
నీతి మట్టపుగుండుగాను పెట్టెదను
వడగండ్లు మీ మాయాశరణ్యమును కొట్టివేయును
దాగియున్న చోటు నీళ్లచేత కొట్టుకొనిపోవును.
మరణముతో మీరు చేసికొనిన నిబంధన కొట్టివేయబడును
పాతాళముతో మీరు చేసికొనిన ఒడంబడిక నిలువదు
ప్రవాహమువలె ఉపద్రవము మీ మీదుగా దాటునప్పుడు
మీరు దానిచేత త్రొక్కబడిన వారగుదురు
వచ్చునప్పుడెల్లను అది మిమ్మును ఈడ్చుకొనిపోవును
ప్రతి ఉదయము ప్రతి పగలు ప్రతి రాత్రి అది వచ్చును
ఇట్టి ప్రకటన గ్రహించుటవలన మహా భయము పుట్టును.
పండుకొనుటకు మంచము పొడుగు చాలదు
కప్పుకొనుటకు దుప్పటి వెడల్పు చాలదు.
నిజముగా తన కార్యమును తన ఆశ్చర్యమైన కార్యమును చేయుటకు
అపూర్వమైన తన కార్యము నొనరించుటకు
ఆయన పెరాజీము అను కొండమీద లేచినట్లు యెహోవా లేచును.
గిబియోనులోయలో ఆయన రేగినట్లు రేగును.
మీ బంధకములు మరి బిగింపబడకుండునట్లు పరిహాసకులై యుండకుడి
భూమియందంతట నాశనము ఖండితముగా నియమింపబడెను
ప్రభువును సైన్యములకధిపతియునగు యెహోవావలన నేను దాని సమాచారము వింటిని.

దేవుడు తన ప్రజలతో యిలా అంటున్నాడు, "సీయోనులో పునాదిగా రాతిని వేసినవాడను నేనే. అది పరిశోధింపబడిన రాయి అమూల్యమైన తలరాయి బహు స్థిరమైన పునాదియైన మూలరాయియై యున్నది విశ్వసించువాడు కలవరపడడు" (16 వచనం). అసలు ఈ "మూలరాయి" ఏమిటి, ఎవరు? ఈ మూల రాయి ఆ ప్రభువేనా?[6] అది యేసునందు

బయలుపరచబడిన దేవ స్వభావమా?[7] ఇది విశ్వాసమా?[8] ఈయన మెస్సీయా?[9] ఈ పై ఉదహరించబడిన ఈ తలంపులన్ని కలిపి ప్రస్తావిస్తే ఈ వాక్య భాగం అర్థమవుతుందా. యెషయా కాలంనాటివారు ప్రభువు వారి విమోచనపట్ల చేసిన వాగ్దానం వారికి కొండంత విశ్వాసాన్ని కలిగించింది. ఏదైతేనేం, పరిశుద్ధమైన మూలరాయి చివరిగా యేసుక్రీస్తులోనే కనుగొనబడుతుంది. వాస్తవానికి పేతురు కూడ ఈ వచనాన్ని యేసుకు అనువయిస్తూ యిలా వ్రాస్తున్నాడు: "ఏలయనగా – ఇదిగో నేను ముఖ్యమును ఏర్పరచబడినదియు అమూల్యమునగు మూలరాతిని సీయోనులో స్థాపించుచున్నాను; ఆయనయందు విశ్వాసముంచువాడు ఏమాత్రమును సిగ్గుపడడు" (1 పేతురు 2:6). సంఘమనేదాని గురించి పౌలు యిలా వ్రాస్తున్నాడు, "క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాదిమీద మీరు కట్టబడియున్నారు" (ఎఫెసీయులకు 2:20). పౌలు యిదే వచనాన్ని రెండుసార్లు మరలామరలా ప్రస్తావించాడు (రోమీయులకు 9:33; 10:11) అనగా దాని ఆంతర్యం – క్రైస్తవులు తమ విశ్వాసాన్ని క్రీస్తు అనే మూలరాయిపై నిర్మించుకోవలెనని.

"కొలనూలుగాను" మరియు "మట్టపు గుండుగాను" (17 వచనం) అనేవి నిర్మాణకులు నిటారుగావుండే కట్టడముల నిర్మాణాల్లో అది సరిగ్గా ఉండడానికి ఉపయోగించే పరికరములు. "తీర్పు" మరియు "నీతి నియమాలు" అనే వాటిని ఆధారంచేసుకొని దేవుడు తన ప్రజలయొక్క నిష్టా భక్తిని లెక్కగడతాడు. అన్యాయాన్ని, అవినీతిని బట్టి దేవుడు దుష్టత్వాన్ని "తుడిచి వేస్తాడు."

ఈ సందర్భంలో, యెషయా, యూదా ఐగుప్తీయులతో చేసుకొన్న పనికిమాలిన ఒప్పందాన్ని ఖండిస్తున్నాడు. అదేమనగా, అష్షూరు యొక్క విపత్కర పరిస్థితుల్లో యూదా ఐగుప్తుతో చేసిన సంధి సందర్భాలు భయంకరమైన తప్పుగా పరిగణించబడింది. "మరణముతో చేసుకొనిన నిబంధన పాతాళముతో చేసికొనిన ఒడంబడిక." "ప్రవాహమువలె ఉపద్రవము," "తొక్కబడిన స్థలము," "గొప్ప ఉపద్రవము" యివన్నీ అష్షూరు యొక్క వైపరీత భావాన్ని సూచిస్తుంది (18, 19 వనాలు). 20వ వచనంలో ప్రత్యేకంగా మనము గమనించదగిన విషయాలేమంటే ఈలాంటి సంధిసందర్భాలు చేసుకోవడం ఎంత అవివేకమైనవో, ఎంత లోటు పాట్లు కలిగినవో అన్న విషయాల వివరణ యున్నది. "పెరాజీము కొండ" మరియు "గిబియోను లోయ" (21 వచనం) ఈ రెండు ప్రాంతాలు దేవుడు ఇశ్రాయేలీయులకు అనుగ్రహించిన గొప్పవిజయాలకు నిలయాలు. (2 సమూయేలు 5:20; యెహోషువ 10:10, 11 చూడు.)

"మీ బంధకములు మరి బిగింపబడకుండునట్లు పరిహాసకులై యుండకుడి ..." (22 వచనం) దీంతో ఈ అంశానికి తెర వాలుతుంది. ఇక్కడ వ్యతిరేకంగా చెప్పబడిన మాట ఒకే ఆజ్ఞలాంటిది: "పరిహాసకులుగా ఉండకండి" అనే మాట ఈలాంటి భావాన్ని 14వ వచనం మొదటి భాగంలోను మరియు 22వ వచనం చివరి భాగంలోను చూడగల్గుతున్నాము. ఇక్కడ అపహాసకులు ప్రవర్తనను వారి గుణలక్షణాల గురించి ప్రత్యేకముగా చెప్పబడియున్నది.[10]

**సృష్టినుండి పాఠములు: దేవుని కార్యాలు ఎంతో జ్ఞానయుక్తమైనవి (28:23-29)**

అందరికి బాగా పరిచయమైన వ్యవసాయపు పని చిత్రంనుండి ఉదాహరణలు తీసుకుని గతంలోని వచనాలలో వివరించిన వివరణను స్పష్టం చేస్తున్నాడు యెషయా. ఒక్కొక్క రకమైన విత్తనానికి వేరువేరు విధాలైన విధానాలు ఎలా అనుసరిస్తాయో అలాగే దేవుడు తన ప్రజలతో

వ్యవహరించడంలో అనుసరిస్తాడు. నీతి నియమావళిలో దేవుడు ఎలాంటి సూచనలందిస్తాడో అదే విధానంలో సృష్టిని కూడ శాసిస్తాడు.

చెవియొగ్గి నా మాట వినుడి
ఆలకించి నేను పలుకునది వినుడి
దున్నువాడు విత్తుటకు నిత్యము తన పొలము దున్నునా?
అతడు దుక్కి పెల్లలు నిత్యము బద్దలగొట్టునా?
అతడు నేల సదునుచేసిన తరువాత నల్ల జీలకఱ్ఱ చల్లును
తెల్ల జీలకఱ్ఱ చల్లును
గోధుమలు వరుసగా విత్తును
యవలను తానేర్పరచిన చేనిలో చల్లును
దాని అంచున మిరపమొలకలు వేయును గదా?
వాని దేవుడే తగిన క్రమము వానికి నేర్పియున్నాడు
ఆయన వానికి ఆ పని బోధించుచున్నాడు.
సేద్యగాడు నల్ల జీలకఱ్ఱ పదునుగల యంత్రముచేత నూర్చడు
బండిచక్రములను జీలకఱ్ఱమీద నడిపింపడు గాని
కఱ్ఱచేత నల్ల జీలకఱ్ఱను చువ్వచేత జీలకఱ్ఱను దుళ్ల గొట్టును గదా?
మనుష్యులు గోధుమలు గాలింపగా దాని నలుచుదురా?
సేద్యగాడును ఎల్లప్పుడు దాని నూర్చుచుండడు
ఎల్లప్పుడును అతడు బండిచక్రమును గుఱ్ఱములను దాని మీద నడిపించుచుండడు, దాని నలుపడు గదా?
జనులు సైన్యములకధిపతియగు యెహోవా చేత దాని నేర్చుకొందురు.
ఆశ్చర్యమైన ఆలోచనశక్తియు అధిక బుద్ధియు అనుగ్రహించువాడు ఆయనే.

23వ వచనంలో ఉన్న వివరణను గమనించినట్లయితే, దాంట్లో నాలుగు ఆజ్ఞలు యిమిడియున్నవి. అక్కడ అందింపబడుచున్న సందేశానికి చెవియొగ్గవలసిందిగా వారి గమనాన్ని మళ్ళించుటకు ప్రయత్నం జరిగింది. యెషయా తన సందేశాన్ని అందించడానికి అలంకార పదాలను వాడినాడు, వ్యవసాయ విధానాలను ఆ విధంగా వివరించి చెప్పగల్గినాడు (24–28 వచనాలు). "విత్తువానికి విత్తనమును అనుగ్రహించువాడు దేవుడే" (55:10).

"ఆశ్చర్యమైన ఆలోచనశక్తియు అధిక బుద్ధియు అనుగ్రహించువాడు ఆయనే" (29 వచనం). ఆయన కార్యాలు ఆయన ఉద్దేశాలు ఎంతో అద్భుతంగా ఉంటాయి. ఇక్కడ "జ్ఞానము" (*tushiyyah*) అనే మాట "ఎలాంటి అర్థంతో వాడబడిందంటే జరగబోవుదాని గురించిన దూరదృష్టి" అని అంటే ఎంతో "క్రియాశీలకమైన జ్ఞానము," "ఫలితాలు సాధించే జ్ఞానము" అని గ్రహించనగును.[11]

సూచనలు

[1]Homer Hailey, *A Commentary on Isaiah* (Grands Rapids, Mich.: Baker Book House, 1985; reprint, Louisville, Ky.: Religious Supply, 1992), 229. [2]J. Alec Motyer, *The Prophecy of Isaiah: An Introduction & Commentary* (Downers Grove, Ill.: InterVarsity Press, 1993), 231. [3]సామెతలు 9:8; 14:6; 15:12; 21:24; 22:10; 24:9. కీర్తనలు 1 అధ్యాయంలో భక్తిహీనతనుండి పాపమునకు, మరియు ఆఖరిగా అపహాసకులుగా పడిపోవడం గూర్చి చెప్పబడింది. [4]Derek Kidner, *The Proverbs* (London: Inter-Varsity Press,

1964), 42. [5]John N. Oswalt, *The Book of Isaiah, Chapters 1-39,* The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 516. [6]Motyer, 233; Hailey, 233. [7]Oswalt, 518. [8]John T. Willis, *Isaiah,* The Living Word Commentary on the Old Testament (Abilene, Tex.: ACU Press, 1980), 291-92. [9]Jim McGuiggan, *The Book of Isaiah*, Looking Into the Bible Series (Lubbock, Tex.: Montex Publishing Co., 1985), 153; Edward J. Young, *The Book of Isaiah,* vol. 2, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1965), 284. [10]Motyer, 235.

[11]Ibid., 236; E. Dhorme, *A Commentary on the Book of Job* (London: Thomas Nelson and Sons, 1967), 65.

---

## వాక్యభాగాన్ని బోధించుట

ఎడ్డీ క్లోయర్

---

### ❖❖❖ దేవుడు ఉపాధ్యాయుడు ❖❖❖
### (28:9–13)

ఈ లోకంలో తన ప్రజలైన వారికి దేవుడు నిత్యంగా ఉపాధ్యాయుడైయున్నాడు. ఆయన తన ప్రజలతో ఒక నిబంధన చేయునప్పుడు దాని గురించి ముందుగానే వివరిస్తాడు. దాని వెనుకయున్న అర్థాన్ని విడమరచి చెబుతాడు. ఎదుగుదల అవసరమైయున్నది కాబట్టి ఎదుగుదల అనగా ఏంటో వారికి విషదీకరిస్తాడు. ఒక దేశం మీదకు తీర్పుతీసుకొనిరాకముందు ఆ దేశానికి ఆ తీర్పు, ఆ శాపం ఎందువలన వచ్చిందో, రాబోతుందో అన్న విషయం ముందుగానే చెబుతాడు.

*మానవునియొక్క అవసరాల రీత్యా బోధించడం లేక చెప్పడం అనేది దేవునియొక్క ప్రత్యుత్తర విధానం.* మనిషి హృదయానికి తాకునట్లు తెలియజేయడానికి ఆయనెంతో నిరీక్షిస్తుంటాడు. "నీవెక్కడున్నావు?" అని ఆదామును ఆయన ఎందుకు ప్రశ్నించాడు. ఆదాము ఎక్కడవున్నాడో ఆయనకు ముందుగానే తెలుసు, ఒకవేళ ఆదాము చెట్లమధ్యలో దాక్కున్నాడు గాక, దేవుడు ఈ ప్రశ్నను ఎందుకేశాడంటే, అతడు చేసిన తప్పును అతనికి తెల్పడానికి. మనిషి హృదయాన్నుండి సత్యాన్ని గురించిన మంచి గ్రహింపు రావడానికే దేవుడు ఎంతో వాంచిస్తున్నాడు. అందుకే దేవుడు మనిషితో "రండి మన వివాదము తీర్చుకొందము" అంటున్నాడు (యెషయా 1:18).

*మనిషి యొక్క యిష్టానికి, చిత్తానికి ఆయన చిత్తం అడ్డురానేరాదు.* ఆయన విధానం ఎంతో సూటిగా ఉంటుంది సరళంగా, పరిపూర్ణంగా ఉంటుంది; అంతేగాని మనిషి యొక్క సొంత చిత్తాన్ని ఛేదించదు. తన సృష్టియావత్తు ఆయనతో సహవాసం కలిగి జీవించాలని ఆయన కోరికయైయున్నది, అందుచేత ఈ సహవాసం అనేది పరిపూర్ణ హృదయంతో మనసుతో సంసిద్ధపాటు కలిగియుంటేనే సాధ్యపడుతుంది.

*బోధనా సరళి అనే విధానం ద్వారానే ఆయన ఒక మార్గాన్ని ఏర్పాటుచేసుకున్నాడు.* మనిషి పూర్తిగా తన హృదయంతో మనస్సుతో సత్యాన్ని పూర్తిగా అంగీకరిస్తూ తన నమ్మకత్వమును కనబర్చాలి. మనం గనుక ఆయన వాక్యంను తృణీకరించినట్లయితే ఆయన మార్గంనుండి దూరమవుతాం. ఆయనతో మన సత్సంబంధాలను తెంపివేసుకుంటాం.

*ప్రాముఖ్యమైన సూత్రాల మీదే ఆయన బోధలు కేంద్రీకృతమైయున్నాయి.* ఆ బోధ మరి సాధారణంగావున్నాయి అంటూ త్రాగుబోతులైన ప్రవక్తలు, యాజకులు వ్రేలెత్తి చూపిస్తున్నారు. అది నేర్చుగోడానికి అర్హమైందిగా కన్పించడం లేదు అంటున్నారు. వారేమంటున్నారంటే, "ఆజ్ఞవెంబడి ఆజ్ఞ ఆజ్ఞవెంబడి ఆజ్ఞ సూత్రము వెంబడి సూత్రము సూత్రమువెంబడి సూత్రము" (10 వచనం; 13 వచనం చూడు). ఆలాంటి వైఖరిని వారు తృణీకరిస్తు తన పరిశుద్ధతతో వారిని సమీపించకుండ చేస్తున్నారు. అతడు ఆయనను నమ్మడంలో యింకా మౌలికమైన విధానాలను గూర్చి మాట్లాడతాడు. ఆయన చిత్తాన్ని నెరవేర్చుతూ, సిద్ధపాటుగల దీన హృదయంతో ఆయనను ఆరాధించడానికి సంసిద్ధంగా ఉండాలని కోరుతున్నాడు.

క్రమశిక్షణా విధానాలను దేవుడు చేపట్టడం ద్వారా ఆయన ఒక నిర్దిష్టమైన విధానాన్ని తన మనస్సులో ముందుగానే కల్గియున్నాడు. ఈ ప్రవక్తలు యాజకులు విసరుచున్న విమర్శలకు యెషయా త్రిప్పికొడుతూ, "ఇదే నెమ్మది ఇదే విశ్రాంతి అని చెప్పినవాడు నత్తివారి పెదవుల చేతను అన్యభాషతోను ఈ జనులతో మాటలాడుచున్నాడు" (11 వచనం) అని అన్నాడు. చెఱ అనేది కూడ కొన్ని విలువైన పాఠాలు నేర్చుకోవడానికొక పాఠశాలగా తయారవుతుంది, ఆ పాఠశాల ఆయన ప్రజలు జీవితాంతం మర్చిపోని వంటిది.

ఈ లోకంలో జరుగుతున్న ఒక విచారమైన సంగతేమంటే దేవుని మాటలను వినకపోవుటయే. యెషయా ద్వారా దేవుడు యిలా అంటున్నాడు, "ఇదే నెమ్మది ఇదే విశ్రాంతి అని చెప్పినవాడు" (12 వచనం). ఇంతకంటే అద్వాన్నం ఏముంది? దేవుడు తన సొంత లాభం కోసం ఈ పాఠాలు చెప్పడం లేదు. వారు నిజమైన నిండైన జీవితం జీవించాలని ఆయన సర్వ విధాల కోరుకుంటున్నాడు.

మనం కూడ దేవుని సత్యాన్ని పెడచెవిని పెడుతున్నాం కాబట్టి ఎంతో నిరుత్సాహానికి గురవుతున్నాము. కొన్నిసార్లు ఆయన సందేశాన్ని పట్టించుకోవడం లేదు. మనం ఆయన సూచనలను ఎన్నిసార్లు పెడచెవిని బెట్టాం, ఇంకా తరతరాలుగా, మనుష్యులు తృణీకరిస్తారు, గాని దేవుడెప్పుడు విసుకు చెందలేదు. ఏదో ప్రజలు వ్యతిరేకించారు అన్నందువల్ల ఆయన మాట్లాడడం మానుకోలేదు. ఆయన తన విధానమైన బోధను మనకు బోధించడానికి స్థిరంగా నిలిచియున్న దైవ బోధకుడు. ఆయన ఎంతో జ్ఞానవంతుడు, కృపామయుడు కాబట్టి ఆయన ఎటువంటి విధానాన్నయినా అనుసరించుటకు సమర్థుడు.

---

## వాక్యభాగాన్ని వివరించుట

**నీల్ ప్రయర్**

---

### ❖❖❖ బాలల సంభాషణ ❖❖❖
### (28:10-13)

"ఆజ్ఞవెంబడి ఆజ్ఞ ఆజ్ఞవెంబడి ఆజ్ఞ సూత్రము వెంబడి సూత్రము సూత్రమువెంబడి సూత్రము కొంత ఇచ్చట కొంత అచ్చట" (10 వచనం; 13 వచనం చూడు): యెషయా ఏదో మిమిక్రీ చేస్తున్నట్లున్నది అంత పిల్లల గోలలాగా అనిపిస్తుంది. అతనేమంటున్నాడంటే ఎవరైనా సరే తన ప్రపంచాన్ని అర్థం చేసుకోడానికి నిరాకరిస్తారో అప్పుడతడు ఏదో అర్థం

కాని గలిబిలి భాష మాట్లాడుతూ "ఇదే నెమ్మది ఇదే విశ్రాంతి అని చెప్పినవాడు నత్తివారి పెదవులచేతను అన్యభాషతోను ఈ జనులతో మాటలాడుచున్నాడు" (12 వచనం).

### ❖❖❖ సీయోనులో ఒక రాయి ❖❖❖
### (28:16)

యూదులు ఐగుప్తు లేదా యింకా యితర ప్రపంచం యొక్క శక్తిమీద ఆధారపడకుండ కేవలము దేవుని మీద ఆధారపడవలసియున్నది (16 వచనం). దేవుడు సీయోనులో ఒక "రాయి" వేయబోవుచున్నాడు, ఆ రాయి మీదే వారి విశ్వాసమును నిల్పుకోవాలని ఆయన కోరుకొనుచున్నాడు. ఆ రాయి ఎవరో కాదు ప్రభువే.

కొన్ని కొన్ని బైబిళ్ళు దీని గురించి అనేక రిఫరెన్సులు క్రొత్త నిబంధన భాగంలో యివ్వడం గమనార్హం. క్రొత్త నిబంధనలో ఈ వచనం అనేక సందర్భాల్లో తరచుగా కనిపిస్తుంది. ఉదాహరణకు రోమా పత్రికలో 9 మరియు 10 అధ్యాయాలు. రోమా పత్రికలో 9:33లోవున్న రాయి యేసును సూచిస్తుంది. అయితే పౌలు చెప్పేదేమంటే మోషే ధర్మశాస్త్రాన్ని అనుసరించినంత మాత్రాన యూదులు రక్షింపబడరు అని. వారు క్రీస్తు వైపునకు తప్పక తిరగవలసిందే. ఆయనచే దోషిగా ఎంచబడినవారు తొట్టిల్లి ఆయనను అంగీకరించరు, కాని ఎవరైతే ఆయనను నమ్ముతారో వారు మాత్రం ఎన్నటికి నిరుత్సాహపడరు. ఇక్కడ వాక్యమేమని చెబుతుందంటే, "ఆయనయందు విశ్వాసముంచు వాడెవడును సిగ్గుపడడని లేఖనము చెప్పుచున్నది" (రోమీయులకు 10:11).

నా సొంత బైబిలు కూడ బహుళార్థక రిఫెరెన్స్‌లు ఉన్నాయి 1 పేతురు 2:5, 6:

> యేసుక్రీస్తుద్వారా దేవునికి అనుకూలములగు ఆత్మ సంబంధమైన బలులనర్పించుటకు పరిశుద్ధ యాజకులుగా ఉండునట్లు, మీరును సజీవమైన రాళ్ళవలెనుండి ఆత్మ సంబంధమైన మందిరముగా కట్టబడుచున్నారు. ఏలయనగా – ఇదిగో నేను ముఖ్యమును ఏర్పరచబడినదియు అమూల్యమునగు మూలరాతిని సీయోనులో స్థాపించుచున్నాను. ఆయనయందు విశ్వాసముంచువాడు ఏమాత్రమును సిగ్గుపడడు అను మాట లేఖనమందు వ్రాయబడియున్నది."

క్రీస్తు మూలరాయియైయుండగా మనము కూడ రాళ్ళమై దేవుని ఆలయమువలె కట్ట బడుచున్నాము. రాయి అనబడిన తలంపు క్రొత్త నిబంధన అంతటిలో ప్రస్తావించడడం చూస్తాం. క్రొత్త నిబంధన రచయితలు ఈ అంశాన్ని గురించి అంతగా ఆలోచించినప్పుడు మనం కూడ ఎంతగా గమనించాలో ఆలోచించండి.

### ❖❖❖ అధిక దండన ❖❖❖
### (28:17–20)

యూదా ఐగుప్తుతో చేసుకున్న సంధి మరణంతో ముడిబడియున్నదని చెప్పవచ్చును. యెషయా 28:17–20 వరకు అష్షూరు దండయాత్రను గురించి యెషయా ప్రస్తావించుచున్నారు. ఐగప్తు సహాయం లభించినప్పటికి దాని శక్తి ముందు యూదా నిలువబడలేకపోయింది. అష్షూరు పట్టణ ప్రాకారాలను సైతం చొచ్చుకొనివచ్చి వారే

బీభత్సానైనా సృష్టించడానికి సమర్థవంతమైనది. ఈ సంధి సందర్భంలో ఉన్న లోటుపాట్లను యెషయా ఎత్తిచూపుచున్నాడు: "పండుకొనుటకు మంచము పొడుగు చాలదు, కప్పుకొనుటకు దుప్పటి వెడల్పు చాలదు" (20 వచనం). ఆ దేశం ఐగుప్తును నమ్ముకొని యుండడం తగిందికాదు. అదంతా ఎలా ఉంటుందంటే పండుకొనుటకు నీ మంచము పొడుగు చాలదు, కప్పుకొనుటకు వెడల్పు చాలని దుప్పటిలాంటిది. ఐగుప్తు ఏవిధంగా కూడ యూదా అక్కర తీర్చలేదు.

## ❖❖❖పెరాజీము మరియు గిబియోను విజయాలు ❖❖❖
## (28:21, 22)

ఎంతోమందికి అంతగా పరిచయం లేని స్థలాలను గురించి 21వ వచనం ప్రస్తావిస్తుంది: పెరాజీము మరియు గిబియోను. గొప్ప అద్భుతాలను దేవుడు చేసినది ఈ స్థలాల్లోనే. పెరాజీము పర్వత కొండమీద దావీదు గొప్ప విజయాన్ని సాధించాడు. 1 దినవృత్తాంతము 14:11, ఆ విజయం గురించి చెబుతుంది. ఆ పట్టణం పేరు బయలు - పెరాజీము. *బయలు* అంటే "ప్రభువు" అని అర్థం. మరియు *పెరాజీము* అంటే "విజృంభించుట" అని అర్థం. నా వద్దవున్న బైబిల్లో ఫుట్‌నోట్స్‌లో ఏమివున్నదంటే, "విజృంభణకు నాయకుడు" అని అర్థంవున్నది. తన శత్రువులను చిత్తు చిత్తుగా ఓడించడానికి దావీదుకు దేవుడు సహాయం చేశాడు. యెహోషువ 10వ అధ్యాయములో మరొక గొప్ప విజయాన్ని గురించి చెప్పబడింది, కనానీయులతో యుద్ధం చేయుటలో యెహోషువ ఇశ్రాయేలు ప్రజలను నడిపించడం గురించి యున్నది. ఇశ్రాయేలీయులు వారి శత్రువులపై కక్ష తీర్చుకునేంతవరకు సూర్యచంద్రులు నిలిచిపోయారు (యెహోషువ 10:12-14).

పెరాజీములో దావీదు విజయం గురించి యెషయా ప్రస్తావిస్తున్నాడు. అదే గిబియోనులో యెహోషువ కోసం సూర్యుడు నిశ్చయంగా నిలిచిపోవడం గురించి ప్రస్తావించుచున్నాడు. దేవుడు తన ప్రజల పక్షంగా పోరాడతానని వాగ్దానం చేశాడు. దాన్ని ఆ ప్రజలు విజయం పొందినప్పుడల్లా యెషయా జ్ఞాపకం చేస్తున్నాడు (22 వచనం).

## ❖❖❖ దేవుని వేరువేరు కార్యక్రమాలు ❖❖❖
## (28:23-29)

18వ శతాబ్దకాలంలోని వ్యవసాయానికి సంబంధించిన మంచి పాఠం యెషయా 28:23-29 భాగంలో ఉన్నది. ఒక వ్యవసాయదారుడు ఎప్పుడూ ఒకే రకమైన పనిచేయడు అని యెషయా వివరిస్తున్నాడు. అతడు పదును యంత్రము బండి చక్రముతో సేద్యం చేయును. (ఇక్కడ చక్రము ఆ పదును యంత్రానికైన మట్టిని శుభ్రంచేస్తూ ఉంటుంది.) అతడు విత్తనములను విత్తును, తర్వాత దాని చుట్టూవున్న కలుపుమొక్కలను తీసివేయును. యిలా రానురాను పంట కోయును. దేవుడు కూడ అస్తమానం ఒకే పనిచేస్తూవుండడు సుమా! ఆయన ఎల్లప్పుడు శిక్షిస్తూనే యుండడు (23, 24 వచనాలు).

వ్యవసాయదారుడు కూడ అనేక రకాలైన విత్తనాలను ఒకే విధానంలో చల్లడు. అతడు చేళ్ళలో విత్తనములు వేసికొంటూ వెళ్ళక కొన్నింటిని చల్లుతాడు (25 వచనం).

అతడు పదును చేయు యంత్రముతో అస్తమానం మొక్కలమీద కొట్టడు అలా చేస్తే యిక మిగిలేదంటూ ఏమివుండదు. అతడు బండి చక్రములను జీలకఱ్ఱమీద నడిపించడు అలా చేస్తే జీలకఱ్ఱను తుత్తునీయులుగా చేయవలసి వస్తుంది గదా (26, 27 వచనాలు). పిండి తాలుకు గోదుములను మెత్తగా తిరగలి పట్టవలెను గదా అది కూడ ఎంతవరకు విసరాలో అంతవరకే చేయాలి (28 వచనం). యెషయా దినాల్లో కూడ గోదుమలను పెద్ద పెద్ద రాతిబండలమీద బాగా పేర్చేవారు దాన్నే కళ్ళము చేయడం అంటారు. తర్వాత ఒక మొద్దు బండ చక్రాన్ని ఆ గింజల మీద త్రిప్పుతుంది. అలాంటప్పుడు సేద్యగాడు ఎక్కువసేపు అలా చక్రాన్ని త్రిప్పినట్టయితే యిక ఆ గింజలు నజ్జునజ్జుగా తయారై దేనీకి పనికి రాకుండ పోతాయి. అదే విధంగా ఏ పని ఎంతవరకు చేయాలో దేవునికి కూడ తెలుసు (29 వచనం చూడు). కొన్ని సార్లు ఆయన శిక్షిస్తాడు, కొన్నిసార్లు ఆయన ఆశీర్వదిస్తాడు.